# వాస్తు దోషాలు...

## ఎం.వీరేశ్వరరావు

వాస్తు శాస్త్ర నాకు పరిచయం లేని పదాలు. మొదటిది నాకు అంత నమ్మకం లేదు. రెండవది నేను కట్టుకు ఆస్తి లేదు కాబట్టి. అయితే నాకు నమ్మకం లేకపోయినా వాస్తు అలల్లో చిక్కుకుపోవాల్సి వచ్చింది. అదెలాగంటే...

ఆ రోజు ఇల్లు మారాను. హౌసింగ్ బోర్డులో ఉన్న మిడిల్ ఇన్‌కమ్ గూడుకి. దాన్నే ఎం.ఐ.జి. అంటారులెండి. ఇంటిలో చేరిన వారం రోజులకు ఇంటి యజమానురాలు వచ్చింది. మనిషి నలభైకి పైనే! నల్లటి భారీకాయం! మనిషి నలుపే అయినా పళ్ళు తెలుపు, నల్లని ఆకాశంలో నక్షత్రాల్లా! వచ్చిన అరగంటకి ఆవిడ ప్రారంభించింది. నేను ముందు ఊహించలేదు అంత ప్రమాదం వస్తుందని!



"ఇల్లు వాస్తు ప్రకారం ఉండాలంది".

"ఎందుకంటారు" అన్నాను పొరపాటున! అంతే ఆవిడ ప్రారంభించింది.

ఆగ్నేయంలో పొయ్యి, నైరుతిలో నుయ్యి అంటూ ప్రారంభించి, దిక్కులు, మూలలూ గురించి సాగించి అలా నిర్విరామంగా చెప్పుకుపోతూంటే, దిక్కులు మరిచి, 'దిక్కు' లేని వాడిలా దిక్కులేనివారికి దేవుడే దిక్కు అని మనస్సులో అనుకొని ఆవిడ వాక్ప్రవాహం కాదు వాస్తు ప్రవాహంను భరించాను.

"అందుచేత వెంకట్‌గారు, చెప్పేది ఏమిటంటే వచ్చేవారం వాస్తు ప్రకారం ఇంటిని మారుస్తున్నాను. రెండు రోజులు మీకు ఇబ్బంది" అందావిడ!

"తప్పుతుందా? అలాగే కానివ్వండి!" అన్నాను.

"మీకోసమే ఇదంతా! వాస్తు ప్రకారం ఇల్లు ఉంటే ఇంటి యజమానికి అంతా డబ్బేనట".

"పగడం ఉంగరం ధరిస్తే అన్నీ భోగాలేట. ఒక జ్యోతిష్కుడు చెప్పాడు" అన్నాను నేను.

ఆవిడ అరగంట గడిపి వెళ్ళిపోయింది. మరుసటి వారం తాపీమేస్త్రీ, సిమెంట్, ఇటుకలు వచ్చాయి. వాస్తు ప్రకారం రీమోడల్ చేయడానికి.

తాపీ మేస్త్రీని చూడగానే నాకనిపించింది వీడికి గిరాకి వాస్తు వాళ్ళ వల్ల వస్తుందని!

మా కొలీగ్ గంగాధరం అన్నాడు.

"విజయం సాధించిన ప్రతి తాపీమేస్త్రీ వెనుక ఒక వాస్తు విద్వాంసుడు ఉంటాడు. ఎందుకంటే వాస్తు వాడు చెప్పినట్టు అమలు చేసేది తాపీ మేస్త్రీయే కాబట్టి!

## ఛ... అదేంటీ?

"ఈమధ్య కాలంలో కొన్ని పత్రికలు మహిమాచౌదరికి నాకూ పోటీ అంటూ ఏవేవో రాస్తున్నాయి. మహిమకీ నాకు పోటీ ఏమిటి? నాకు నటన తెలుసు. గ్లామరు ప్రదర్శించడం తెలుసు. నేను నటించిన సినిమాలు రికార్డు క్రియేట్ చేశాయి" అని ఊర్మిళ అంటే... "నేను నటించిన సినిమాలు అవార్డుల పంట పండించాయి" అని మహిమ అంటోంది. ఇంతకీ ఎవరు నిజం?

*(దొందూ దొందే!)*



రెండు రోజులు సిమెంటు పనులు ముమ్మరంగా జరిగాయి! రెండురోజులు నాకు జాగరణే! వీధి గుమ్మం కూడా కొద్దిగా స్థానభ్రంశం చెందింది.

వాస్తువల్ల జరిగింది ఏమిటంటే ఇదివరకు వీధి గుమ్మం షెడ్ క్రింద ఉండేది. ఇప్పుడు షెడ్ లేని చోటికి వచ్చింది. వంటిల్లు చిక్కింది. పూజగది మూలకి పోయింది.

"ఇప్పుడు ఏ దిక్కులో ఉండాల్సింది అక్కడ ఉన్నాయండి" అంది నా భార్య.

"డబ్బుంటే అన్ని దిక్కులు సరిగ్గా ఉన్నట్టే" అన్నాను నేను. వాస్తు ప్రకారం మార్చాక వంటింట్లోకి సరిగ్గా వెలుతురు రావట్లేదని నా భార్య గొణుగుతోంది.!

"ఈసారి వానరమ్మ కాదు ఓనరమ్మ వచ్చినప్పుడు చెప్పు" అన్నాను నేను

* * *

రెండు నెలల తర్వాత మా భారీకాయం, ఇంటి యజమానురాలు వచ్చింది. అద్దె పెంచుతానని అంది! వచ్చి ఏడాది కాలేదు అన్నాను నేను.

"మీకోసమే కదా! వాస్తు ప్రకారం రీమోడల్ చేశాను" అంది!

"వాస్తు ఇంటి యజమానికి కదా! అద్దెకున్న వాడు యజమాని కాదు కదా" అని లాజిక్ లాగాను.

"భలేవారే! ఎవరు ఉంటే వాళ్ళకి వాస్తు తగులుతుంది!"

"నిజమే!" అన్నాను.

"అద్దె పెంచుతానంటే అలా భయపడ్డారు ఎందుకు? అసలు ఈ ఇంటికి అడగకుండా పన్నెండు వందలు ఇస్తారు" అందావిడ!

"దాందేముంది లెండి! పురావస్తు శాఖ వారు ఇంతకన్నా ఎక్కువ ముట్టజెప్తారు" అన్నాను నేను, పెచ్చులూడిపోతున్న గచ్చు చూస్తూ.

"మీరు భలే జోకులు వేస్తారు" అందావిడ గట్టిగా నవ్వుతూ! ఆవిడ నవ్వుతుంటే పెద్దకుండ ముందు కదులుతున్నట్టు పొట్ట కదిలింది!

చివరికి అద్దె ఆవిడ అనుకున్నంత కాకుండా సగం మాత్రమే పెంచేలా ఆవిడని ఒప్పించేసరికి నా తల ప్రాణం తోకకి వచ్చింది! మనుషులకి తోక ఉండదు కదా అని ఆరాలు తియ్యకూడదు.

ఇంటావిడ వెళ్ళాక నా భార్య చెప్పింది

**(70వ పేజీ చూడండి)**

